ఆంధ్రభూమి
ఆదివారం, 22-8-1976
వినోదాత్మక సాహిత్యపత్రిక

ఇదో రకం వృత్తి

ఆ రోజు ఆదివారం.

ఓ మిత్రుడిని కలిసి రావాలను కున్నాను. ఆఫీసుకు సెలవని విశ్రాంతి లేకుండా అవసరమైన యింకా లెట్ చేసేమిత్రుని యింటికి టాటా లేదోన త్వరగా టాయిలెట్ అయి పెళ్ళాను. నేను అతని యిలువదేళ్ళకి అంగా అదే సమయానికి బయటకు బయల్దేరుతున్నాడు. నన్ను చూసూనే 'గుడ్ మార్నింగ్' అంటూ పిలిచేసాడు నన్ను అహ్వానించాడు. యిద్దరంలోని కెళ్ళి కూచున్నాం దెగో కార్నీలో. కాస్సేపు నిచ్చాపాటి మాట్లాడి. నేను వచ్చిన కారణం తెలిపాను. "మరేం లేదు. ఓ నూరు రూపాయలు అర్జంటుగా కావాలి. జీతం రాగానే యిచ్చేస్తా"నని.

అతను కాస్సేపు ఆలోచించినట్లుగా మొహంపెట్టి "ఓ.కె" అన్నాడు చిన్నగా. కోరిన ట్లుగా డబ్బిచ్చాడు. కృతజ్ఞతలు తెలుపుకొని అతనివద్ద సెలవు పుచ్చుకొని బయల్దేరాను నేను.

అప్పటికి పదకొండు గంటలు దాటింది. ఎండాకాలమవడాన ఎండ నిప్పులు చెరిగిపోసుంది. అంత ఎండలోనూ రోడుమీద వాహనాల రద్దీగానీ, మనుష్యుల రాకపోకలు కానితగ్గినట్లేం లేదు. ఎం పనులో ఏమో! ఒకరిని మించిన వేగం మరొకరిది. తమకాముందుకు సాగిపోవడం తప్ప వేరే ఆలోచనే లేనట్టుంది.

పైన ఎండ దంచేస్తున్నా ఉదయమే వెళ్ళిన పనయినందుకు దాని బాధ అంతగా అనిపించలేదు. ఏదో ఆలోచిస్తూ బాదర్ ఘాట్ బ్రిడ్జు దాటాను. చారస్తా వచ్చింది. నేరుగా రూంకెల్లామని ఆలోచన వచ్చింది. అయినా రూంకెళ్ళి ఏంచేయాలి అనిపించింది. అంతకు క్రితం రోజే శ్రీమతిగారు పుట్టింటికి వెళ్ళిపోయినందుకు వాళ్ళ అన్నగారివెంట పుటింటికెళ్ళింది. యింటికెళ్ళినా ఒక్కడ్డి కిక్కుబిక్కుమంటు ఎంత సేపని కూచోడం. ఏదో వాక్చర్ కెళితేనైనా బాగుంటుందేమోనిపించింది 'పాతాళ భైరవి' మ్యాట్నీ ఉన్నట్టు గుర్తొచ్చింది. కోఠి వెళ్ళి 'కామత్'లో భోంచేసి వెళితే సరిపోతుంది అనిపించింది. చిన్నగా యీసామియాబజార్ గుండా బయల్దేరాను. కాస్త దూరం వెళుతూనే, రోడ్డు పక్కనే దున్న ఓ యింటి ఓటెల్ ముందు కాలికిదో తగిలినట్లయింది. ఆలోచనలో నుండి తేరుకొని క్రిందకు చూచాను. కాస్త దూరంలో ఓ చిన్నబట్టమూట పడుంది పక్కనే ఇన్న మరో వ్యక్తి గబుక్కున అందుకున్నాడు దాన్ని.

దాన్ని వొత్తగానే చేతికి గట్టిగా అందులో ఏదో తగిలినట్లయింది అతనికి సడెన్‌గా అతని మొహంలో ఏదో ఆశాకిరణం తళుక్కున మెరిసినట్లయింది. నేను రెండడుగులేయగానే అతన్ని సమీపించాను. అతనుచేతిలోని మూటను విప్పాడు. చిన్నగా ముందుకు కదుపుతూ చూసాడు. నేనూ అందులో ఏముందో చూడాలన్న ఆత్రతఉన్నా పైకి కన్పించేయకుండా తనిని ఎక్కడాగనే పడుతూ గమనించాను. యింతలోకి అక్కడికి గళ్ళలుంగీ కట్టుకున్న మరోవ్యక్తి వచ్చాడు. మూట పట్టుకున్న వ్యక్తి బట్టముక్కలో ఓ చిన్న పలుచని ఎర్రకాయితం ఉండడం కనబడింది. అందులో ఏముందోని చూడాలని ఆతృత ఎక్కువైయింది, అతను కాయితం విప్పాడు.

మూడు బంగారు ముక్కలు చిన్నచిన్నవి కన్పించాయి. అతని కళ్ళు మెరిసాయి వాటిని చూస్తూనే!

నా కళ్ళు తిరిగి నట్లయింది.

"బాప్రే! బంగారు!" అనిపించింది.

ఏదో అశపుట్టింది. వాటినిమొదలెట్టి అంచుకొనంటే ఎంత బాగుందోనని పించింది కాస్తాతటపాటు కలిగింది. ఆలోచన్లు పరిపరి విధాలా పోయాయి. కాలిముందు కొచ్చిన అదృష్టాన్ని కాదనలేని తన్నుకున్నట్లయిందని పించింది.

"అరే! బంగారే!" అన్నాడు తరువాత వచ్చిన గళ్ళలుంగీ వ్యక్తి కాస్తా గట్టిగా!

"ఉ! యిందులో ఏదో చీటికూడా ఉంది" అన్నాడు మూట దొరికినవ్యక్తి వాటిని కాస్తా గట్టిగా పట్టుకొని.

"ఏదీ" అంటు అవ్యక్తి చూచాడు. ఎవరో వడ్డీ వ్యాపారస్తునివద్ద తాకట్టు పెట్టి యిడిపించుక వచ్చిందని దాని బరిదింత, బంగారెన్ని తులాలు, మొత్తయిన వివరాలున్నాయి అందులో.

"మూడు తులాలు ఆ బంగారం" అన్నాడతను.

ఈ మూడు ముక్కలు ఆ మూడు తులాలా? అంటే సుమారుగా ఎదేళ్ళు ఎద్దేమిది వందలన్నమాట! "వారగా మాట్లాడండి" హ్యాపియం ఫీ! పోదునే ఏపెద్దమొహంచూసానో నేరేలకి పనుక్కన్నాను నా మనసునే!

"పాపం ఎవరో దీన్నియిడిపించు వచ్చినట్టుంది. తెలియకుండ పారేసుకున్నట్లుంది" అన్నాడు మూట దొరికిన వ్యక్తి.

"అట్లాగే ఉంది"అన్నాడు పక్కగా వచ్చిన వ్యక్తి

దాన్ని అలాగే కాయితంలో చుట్టి జేబులో పెట్టుకోబోయాడు బంగారం దొరికినతను.

"ఏయ్! ఆగు! ఆగు! మూడు ముక్కలు లెక్కికుక్కుకుంటున్నావ్!

ఉమ్మెత్తల నరసింహమూర్తి

వారెవా! అందులో నాకూ భాగమియ్యాలి" అన్నాడతను.

"ఎందుకిస్తాను నీకు ఇది నాకు దొరికింది"అన్నాడు బంగారందొరికిన తెల్లంగి వేసుకున్న వ్యక్తి

"నీకు దొరికిందేమో! బాగుంది దాన్ని నేనుకూడచూసాను. నేనే కాదు అదిగో అయనకూడ చూసున్నాడు అందుకే అందులో ముగ్గురికి భాగముంది"అన్నాడు తరువాత తొచ్చిన గళ్ళలుంగీ కట్టుకున్నవ్యక్తి

"దుత్! దొరికింది నాకైతే మీ పిద్దరికిభాగమియ్యాలా! బానాబాగుంది! నేనియ్యను అన్నాడు తెల్లంగి.

గళ్ళలుంగి చెప్పింది న్యాయమని పించింది నాకు.

అవలు లేవిందాటకన్న కొద్దో గొప్పో పనుందన్న ఆశకలిగి.

నేనూ కూడాసపోట్టు చేద్దామనిపించింది.

"చూడుబాబు! నేను చెప్పింది న్యాయంగాలేదా? ఆ బంగారెవరిదో ఏమో! యిక్కడదొరికింది. ముగ్గురం దాన్ని చూచాం! ముగ్గురమూ పంచుకోవాల్సిందే" అన్నాడు.

మొదట న్యాయంగా అనిపించినా తరువాత అదిబాగనిపించలేదు అతన్నే అంతా తీసుకోమంటే సరిపోతుందిగా మొదట అతనే చూసింది అనిపించింది.

కానీ అశ!

వెధవబుద్ధి!

అయినా వాడేం కష్టపడ్డాడు నసుకనా!

వాడికి దొరికిందే! ఎవడిదో ఆ సొమ్ము. పాపిసొమ్ము పరులపాలు మూడుతులాలు వాడికొక్కడికి ఎందుకూ? అనిపించింది వెంటనే నేను మౌనంగా చూసూనే.

"చూచావా! ఆయనకూడా ఒప్పుకున్నాడు. అది మూడు తులాలుంది. మూడు ముక్కలుగా ఉంది. మనమూ ముగ్గురమే ఉన్నాం. పంచాయితీలేకుండా ముగ్గురం దాన్ని పంచుకుందాం! చెరో ముక్కొస్తుంది" అన్నాడు గళ్ళలుంగీ వాలా!

"ఇది న్యాయంగాలేదు కావలిసే ఒక్కముక్కయిస్తాను. మీ యిద్దరు పంచుకోండి! నేను రెండు ముక్కలు తీసుకుంటాను" అన్నాడు కాస్తామెత్త బడ్డటుగా మారిన తెల్లంగి అతను.

బాగుందివరస! అదేం కుదరదు. చెరోముక్క తీసుకుందాం! లేకుంటే నేను పోలిసోలకు చెప్తా" అన్నాడు బెదిరించినట్లుగా గళ్ళలుంగీ,

ఆ మాటలకు తెల్లంగి అదిరిపడి చూచాడు.

"ఖబూ! మీరు వదుపుకున్నోళ్ళు నాయం చెప్పండినేనా ఏమి చదువు. కోలా! రిజిలాగి ఇతికేటోన్ని నాకు యింటికాడ ఒకభార్య. ఎనిదిమంది పిల్లలున్నారు. చూడండి. నా అంగీ. ఎంత. ఎన్నిచోట్ల అతుకులోమీరన్నా నయతలిస్తే నేబతికి పోతా!" అన్నాడు అతను.

గుడ్! ఎక్కువమంది పిల్లలొదో అని ప్రభుత్వం వాళ్ళు తలవిరిగిపోయేటుగా రేడియో వాళ్ళుగూబలు గుయ్యనేట్లుగా. మొత్తుకుంటున్నా ఎనిమిదిమంది పిల్లల్ని కన్నాడట ఈ పెద్దమనిషి! దాగుంది వరస! అనిపించింది.

ఏం చెప్పాలా అనిపించింది.

"పోండి! చెప్పండి ముగురం మూడు భాగాలు పంచుకుందాం! అంటున్నాడు గళ్ళలుంగీ

నాకు మనసు మారింది. పోనీ నాదాగాని కాదే దేన్లో తెల్లంగి అతని కష్టే సరిపాటుంటగా! అనిపించింది. అమాంతే అందామనుకుంటిలో "అయితే ఓపని చేద్దాం'' అన్నాడు తెల్లంగి అతనూ

''ఏమిటి!'' అన్నాడు గళ్ళలుంగీ. నేనూ చూచాను.

''ఉదంగారం తిరువాతె నామనం అముక్కొంటాం! అందు కే ముందుగానే కొద్దిగా ఎక్కువ కో తక్కువకో ఏదన్నా వ్యాపారస్తుని కప్పెద్దాం! పదిన పైసలో సగం నేను తీసుకుంటా మిగతా సగంలో ముయ్యిప్రకారం మీదు పంచుకోండి" అన్నాడు.

ఈ వాదన వింటుంటే ఒక పైపు మంచిగానే అనిపించినా మరో పైపు అనుమానం వాసన కొట్టింది.

వచ్చింది లేదూ పొయ్యేది లేదు, ఎందుకొచ్చిన గొడవ అనిపించింది. మళ్ళీ వచ్చే కిడూడా పోతుందే అనిదుగ్గ!

మనసు అటు.ఇటు ఊగిసలాడ సాగింది.

ఏదో ఒకటి నిర్ణయించుకొంటే సరిపోతుంది అనుకున్నాను. ఆలోచించడం మానలేదు.

"పాపం! ఈడియట్! ఎవరో పారేసుకున్న దీనికి నిశ్చింతగా కీచులాడు కుంటున్నారు. అయినా ఈ సొమ్ము ఎంతకాలమని ఉంటుందని తీసుకున్నా! దీనికన్నా నోరుమూసుకొని వెళ్ళిపోతేనే ఉచితం" అనుకున్నాను

"ఏమండి! ఇతను చెప్పింది పర్వాలేదు. పిల్లలుగల వాడంటున్నాడు. అతను సగంతీసుకొన్నా మిగితాసగం మనంపంచుకొందాం! ఏమంటారా?" అన్నాడు గళ్ళలుంగీ.

మళ్ళీ వెధవఆలోచన!

తాడో - పేడో తేంచుకో లేని ఆలోచన

"ఎమంటారుబాబు!" తెల్లంగీ అతను అడిగాడు.

ఎక్కడికెళ్ళాలంటారు? అడిగాను నేను.

"నాకు గుర్తున్నంవరకు ఒకతను వ్వాడు దగ్గర్లోనే. అక్కడికెద్దాం" అన్నాడు గళ్ళలుంగీ అతను.

"అక్కడుంది అతడిషాపు"అన్నాను పాతాళభైరవి గుర్తొచ్చి.

"అదిగో ఆ సందుదిరిగి నేరుగా ఓపద్దాంగ్ వెళితే వస్తుంది" ఎక్కడనే దున్న ఓ సందు చూపించిందిఅన్నాడు.

ఎదేసేగా నాకు ఆసమాధానంలాంటి దనిపించింది.

పిలిమాపైం అవుతుందేమోనిపించింది.

నిదానంగా అన్నాను.

"చూడండి! నాకు ఆ బంగారం వద్దు. పిల్లున్నాడు కావలిసే మీ యిద్దరూ మీ యిష్టమన్నట్లు ఎంచుకొండి" అంటూ చకచకా ముందు కడుగులేశాను

"సారీ! సారీ!" అన్నాడు గళ్ళలుంగీ

"బాబూ! బాబూ! ఆగండి! ఆగండి" అన్నాడు తెల్లంగి.

మళ్ళీ వెనుదిరిగి చూడకుండా యీసామియా బజారుగుండా కోఠికి వెళ్ళి కామత్‌లో భోంచేసి రియేజర్ చేరుకోటానికి బస్ క్యాచ్ చేసాను.

* * *

ఉగాది పండుగ రావడాన ఓ మూడోజులు సెలవుపెట్టి ఊరెళ్ళాను. మాటల మధ్యలో ఒకనాడు యిలా జరిగిందని. బంగారంయిచ్చిన వ్యక్తుల కథ ఆ సంగతన్నా చెప్తూనే యిదో అంటూ చేతులుకిక్కించి చూపాడు. అమ్మ మాత్రం "అదృష్టవంతుడివిరా" అంది నా నిర్ణయానికి. "ఏం?" అన్నాను. పైపలాపాడు, అట్లాంటిట్లణాలో కొందరికి యిదొక వృత్తి రా! యిద్దరు ముగ్గురు కలిసి మనం ఎక్కడోచూస్తూ వెళుతుంటే ఏదో నామాను కాళ్ళవద్దపేసి. మోసంచేసి ఎదో సందులోకి తీసికెళ్ళి, మెత్తగా మనల్ని తన్ని యింకా మనదగ్గర ఏమైనా ఉంటాలా. గడియారాలు, డబ్బో ఉంటే తీసుకొని పారిపోతారు. అలాంటి సంఘటన కూడ ఈ మధ్యనే మన ఎక్కింటి వారదమ్మ విషయం జరుగుపోయింది. కన్ను లోటపోయి అయన ఎలాగో ఉన్నది దులుపుకొని తన్నులు తినకుండా బయటికొచ్చాడు" అంది.

ఆ మాటలు వింటూనే గుండె జల్లుమంది నాకు!

పట్ట వాసం కొంచలిన్ యిలాగే ఉంటాయా అని అప్పుడనిపించింది.

చేతికున్న పెపరీలూ బాచ్, వేలికున్న తెల్లరాయి ఉంగరం చూసుకున్నాక, ఆదోరకమైన తృప్తి, ఆనందం కలిగాయి.

"తేజస్సు నా తపస్సు"

ప్రపంచక ప్రపంచంలో జరిగే ప్రతి సంఘటనకు స్పందిస్తూ సమాజంలోని వివిధ రీతులను విడగొడుగా ప్రగతిశక్తులకు బాసటగా అనుక్షణం జీవించే తన ఆశయమూ అనవరతం ఉస్మానించే తన ఆశయానీ శక్తి మంతమైన స్వీయకవితావ్య కీర్తన్నీ చిత్రిస్తూ కవితల్లడమూ, ఆ విధంగా ఆయా సందర్భాలలో అల్లిన కవితా ఖండికలన్నింటినీ ఆ సంవత్సరాంతంలో ఒక కవితాసంపుటిగా వెలువరించడమూ అచార్య డాక్టరు సి. నారాయణరెడ్డి గారిలో అదినుండి అగుపించే ఒక ప్రత్యేక గుణం. ప్రతి ఏటా ఒక కావ్యాన్ని అందించడం వీరి హృదయలక్షణం. ఇది అందరికీ చేతనయ్యే పనికాదు. ఎంతో దృఢదీక్ష తపస్సుకి ఉంటేనేగాని ఈ కార్యం సాధ్యంకాదు. వీరి 'జలపాతా'ది ఖండకావ్యాలన్నీ ఈ విధంగా వెలువడినవే. అలా తాము 1975లో వివిధ సందర్భాలలో వ్రాసిన ముప్పై ఎనిమిది వచన కవితలను శ్రీ నారాయణరెడ్డిగారు "తేజస్సు నా తపస్సు"అనే సంపుటిగా అందించినారు.

"తేజస్సు నా తపస్సు" అన్న శీర్షికలో 'నా'అంటే కేవలం వ్యక్తిగా నారాయణరెడ్డి అనికాదు. అది అతని "కవితాత్మ"గా గ్రహించాలి. నారాయణరెడ్డి హృదయం కవిత్వానికి పర్యాయ పదం, అతడు 'నేను' అని వ్రాసినా 'నా' అని, వ్రాసినాపలుకుతున్నది కవిత్వమే అని భావించాలి. ఉదయం నా హృదయం 'మార్పు నా తీర్పు' 'తేజస్సు నా తపస్సు' అన్న పంక్తుల్లోని 'నా' అనే దానికి అర్థం ఇదే. ఈ దృష్టితో అతని ఖండికలను చదివితే కవితా పరమార్థం తెలుస్తుంది. సముజ్జ్వల కవితకు అంకితమైనప్పుడేకవి 'ఉదయంనాహృదయం' తేజస్సు నా తపస్సు అని అనగలుగాడు.

'తేజస్సు నా తపస్సు' అనే అందమైన కావ్యంలో మొట్టమొదటి కవితకూడ ఇదే. చిట్టచివరిది "తేజస్సు నా తపస్సు." ఈ రెండు శీర్షికలూ 'ఉదయం నా హృదయం' సంపుటిలో శ్రీ నారాయణ గారు తమ కవితా వ్యక్తిత్వాన్ని గూర్చి వ్రాసిన కవితలోని రెండు సంకలనాలు. ఇలా ఒక్కప్పుడు తాను వ్రాసినకవితలోని రెండు చరణాలనే శీర్షికలుగా గ్రహించి రెండు ఖండికలని వాటిని సంపుటికి అద్యంతాలుగా నిలపడంలోని ఔచిత్యం నారాయణరెడ్డి గారు ఈ కావ్యానికి ఏకసూత్రతను సంపాదింపజేసే కావ్య శీర్షికను సముద్గీపంపజేయడమే, ఈ కావ్యం చూడగానే కనిపించే ప్రత్యేకత ఇది.

ఈ సంపుటిలోని "తేజస్సు నా తపస్సు" ఈ కావ్యంకోసం ప్రత్యేకంగా వ్రాసిన దీర్ఘకవిత. నారాయణరెడ్డి కవితాతపస్వి. ఇది అక్షరపర్యాయం అందుకే అతడు నాటినుండి ఈ నాటి వరకూ. ఇరవైమైదు సంవత్సరాలుగా నవనవంగా రసోజ్జ్వలంగా అంతటి సాహిత్యాన్ని సృష్టించిన గలుగుతున్నాడు. 'కావ్యాగ్నుల్లల్లడమే ఆ తపస్వియాగం. అయన లక్ష్యం "స్వీయశ్రేయం కాదు — జగదీయ శ్రేయం" అందుకే—"ఎక్కడో ఒక చెమట చుక్కలో ఇనుమింత ప్రజ్వలిస్తే" వీరికంటికి అనుక్షణోదయం ప్రపంచంలో ఏ మూలనైనా గ్రామికులూ కార్మికులూ నిరుపేదలూ వివిధ హతులూబాధపడినా బాగుండినవారితో తాదాత్మ్యాన్ని పొందుతూ ఆ అనుభూతులను కవితగా అల్లి అందరికీ వినిపించే అమృత హృదయం ఈ కవిది. ఈతని తపస్సంతా సామ్యవాదాన్ని ఉద్ఘోషించాలనే. సౌమ్యజీవనాన్ని ప్రసరించాలనే. చేతనా విద్యుత్తులు వెలిగించాలనే. సజీవ సంస్కృతిని పండించాలనే. ఎన్నుకవాగారి కథను పలికించాలనే. మట్టిని మాణిక్యంచేసే వర్తమాన ప్రగతిశక్తులకు స్వేచ్ఛాప్రతిభాదీప్తులకు ఉజ్జ్వల భవిష్యత్తును కలిగించాలనే, దర్శబద్ధంగా విధిని నిర్వర్తించడంకూడా తపస్సే. అందుకే చెట్టు భూగోళం, అర్కమండలం, సముద్రజలం, గ్రహాలూ మహీధరాలూ. పయోధరాలు. శరీరసమస్తావయవాలూ చేస్తున్నది 'తపస్సే' అంటాడీకవి. ఇక ఈ తపస్సు "కౌటిల్యం కరిగేదాకా-జాటిల్యంచెరిగేదాకా-ధనస్వామ్యం విరిగేదాకా-జనస్వామ్యం పెరిగేదాకా" కొనసాగాలంటాడు నారాయణరెడ్డిగారు.

చైతన్యమూర్తి ప్రగతి పథపర్తి అయిన శ్రీ నారాయణరెడ్డిగారి శబ్దం నిశ్శబ్దాన్ని చీలుస్తూ కాలాన్ని అతగమిస్తూ అనవరతం అభినవసృష్టిని చేస్తున్నది. నిర్మించే అతనికలం. గర్జించే అతనిగళం దినదినం పదును దేరుతూనే ఉన్నది. ప్రజ్వలిస్తూనే ఉన్నది. ఒకనాడు సుతిమెత్తగా శతపత్రసంగీతాన్ని వినిపించిన వీరికలం ఈనాడు "కారడవిలాంటిఅందకారాన్ని కత్తిదంలా చీల్చే వజ్రసంగీతాన్ని

(మిగిత 5వ పేజీలో)

మరొక భూగోళం ఉన్నదా?

ఆ మధ్య 'జర్నీ టు అదర్ యూనివర్స్' అనే ఇంగ్లీషు సినిమావచ్చింది. అత్యాధునిక అంతరిక్ష నౌకా నడిరోహించి మామండలవాసి అయిన మనిషి సౌరకుటుంబానికి అవతలితారాసమూహాలకు ఇరుకు భూమిపై అవతరించడం, అక్కడి బుద్ధి జీవులు వారికి స్వాగతించడం. ఇలా ఆ చిత్రకథ నడుస్తుంది. ఈ చిత్రంలో ప్రతి బింబ ప్రతి బింబాలంతా చోటు చేసుకొంటే అద్దంలో మనం చిత్రం. ప్రతిబింబాలు కడి ఎదమలుగా కనిపిస్తాయి కాని దీనిలో చేసినవి ఎడమచేతితో చేసినట్లు ఎడమ చేతితో చేసినవని కుడిచేతితో చేసినట్లు అని పిస్తుంది. ఇదేప్రతి బింబ భ్రాంతి

ఇదే విధంగా సుదూరాలోదనికి ఎక్కడో ఒక సిద్ధాంతం ఉంది. అందులో మన భూమిని పరిశీలిస్తే ఎలా ఉంటుందో పై చిత్రం కథలో చిత్రీకరించారు. ఇది కథమాత్రమే కానిఅసలు ఈ విశాల విశ్వాంతరాళంలో 'ప్రతిబింబ ద్రవ్యరాశి' ఉన్నదనే ఆలోచన ఈ కథకు ఊపిరి.

అణువు పరిమాణపుస్థాయి నుండి పరిణామ క్రమంలో అత్యున్నతస్థానం పొందిన మధుకర అధిమానవుని స్థాయి వరకు గల సర్వస్వం. డ్రవ్యరాశి అంతటికీ ప్రతిబింబ ద్రవ్యరాశి ఉన్నదనే ఆలోచన వచ్చింది.

కాని ఈ ఆలోచన వాస్తవానికి, పరిశోధనకు అందుబాటులో లేదు. అలా అని శాస్త్రవేత్తలు దీని అన్వేషణను విరమించలేదు. ఇటీవల కొందరు శాస్త్రవేత్తలు 'అగోచర విశ్వం' అనికి గురించి కొన్నిసిద్ధాంతాలు పజ్ఞ ప్రపంచముందు ఉంచారు కూడా.

అయితే ప్రతిబింబ ద్రవ్యరాశికి జరిపిన పరిశోధనలు- 'దీని ఉనికి అరుదు'- అని ధృవీకరిస్తున్నాయి. కాని మనంనివసిస్తున్న ఈ అనంత విశ్వాంతరాళపు అత్యధిక భాగాన్ని ఏ పరిస్థితిలోనయినాసరే సమతుల్య స్థితి) బ్యాలెన్స్ తప్పకుండా విలివి ఉండడానికి సుదూరాలోదనిలో ప్రతిబింబ ద్రవ్యరాశి యొక్క అయస్కాంత శక్తి కారణమవి, ఈ ప్రతిబింబ ద్రవ్యరాశి. ప్రతిబింబ ఎలక్ట్రానులు, ప్రతి బింబ ప్రోటానులు, ప్రతిబింబ అణువుల సమాహారమని కొందరు అంటున్నారు.

అయితే ఎశ్యాతి అణుభౌతిక శాస్త్రవేత్త డాక్టరీ నేల్సు బోర్. ప్రతిబింబ ద్రవ్యరాశి అనే ఆలోచన ఒక భ్రమ మాత్రమే అని వ్యాఖ్యానించారట. అవును మరి. ఈ ద్రవ్య రాశి ఉనికిని ప్రయోగాత్మకంగా నిరూపించడం అంత సులభంకాదు

ప్రతిబింబ అణువుల ఉనికిని గురించడానికి శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు ఫలించ లేదు. ప్రతిబింబ ద్రవ్యరాశి ఉంటే ప్రతిబింబ అణువులు ఎండకు ఉండవు? అయితే భూమండలంపై ప్రతిబింబ ద్రవ్యరాశి ఎందుకుకదా ఇక్కడి ద్రవ్యరాశిలోని అణువులు ప్రతిబింబ ద్రవ్యరాశిలోని ప్రతిబింబ అణువులు- పరస్పరం ఢీకొని చేరి ఎలక్ట్రాన్ అయితే ఎలక్ట్రాన్ యోగించినట్లయితే. ఒకదానొకటి నాశనం చేసుకొంటాయి. కలిస్కోవడంలో పరిశీలించినప్పటికీ మరా- ద్రవ్యరాశి కలిసే

పి. రంగనాథ్

ప్రతిబింబ ద్రవ్యరాశి కనిపిస్తుంది. అందుచేత కొందరికి ప్రతిబింబద్రవ్యరాశి విశేషాలు ఉన్నప్పటికి వాటిని ప్రత్యక్షంగా గుర్తించడం కష్టం. కనుక ప్రతిబింబ విశ్వ పదార్థాల గురించి పరోక్షపు అన్వేషణనివ్వలం కాదనే ఆలోచనవచ్చింది.

ప్రతిబింబ ద్రవ్యరాశి జీవులు

ముందు కొంత ఊహ చేద్దాం. రోదసి ఉపరితలంలో ప్రతి బింబ ద్రవ్య రాశిగల దీపులు ఉన్నాయను కొందాం. వీటిలో ప్రతిబింబ అణువులు ఉంటాయి అప్పుడు మామూలు అణువులు వీటిని ఢీకొంటే ఏమవుతుంది? ఇక్కడ ఐన్‌స్టీన్ సిద్ధాంతాన్ని పరిశీలించేయాలి. ఈ సిద్ధాంతం ప్రకారం అణువులు- ప్రతిబింబ అణువులు పరస్పర సంయోగం వలన విడుదల అయ్యే శక్తి (ఎం సి 2)కు సమానం కదా.

(ఎం- ద్రవ్యరాశి. మొత్తం, సి- కాంతి వేగం.)

ఇంత వేగంలో ప్రోటానులు,ప్రతిబింబ ప్రోటాకలు మధ్య సంయోగం జరిపినప్పుడు వెలువడే శక్తి 1.8×10^{11} 10 ఎలక్ట్రాన్ ఓల్టులకు సమానం అవుతుంది. ఈ ప్రక్రియ చాలా సంక్లష్టమైనది. అయినప్పటికీ మొత్తం శక్తిగామా కిరణాలు, న్యూట్రినోలు, ఎనర్జిటిక్ ఎలక్ట్రాన్లు. పోజిట్రానుల రూపంలో వెలువడు తుంది. గామా కిరణాలలోనూ, న్యూట్రినోలలోనూ మొత్తం విడుదలైన శక్తిలో 90 భాగం శక్తి ఉంటుంది మిగిలిన 10 భాగం శక్తిని. మిగిలిన రేణువులు వహిస్తాయి.

ఇప్పుడు మనం నివసిస్తున్న భూమి ఉన్న నక్షత్ర మండలం పాలపుంత యొక్క రోదసీ గురించి పరిశీలిద్దాం. ఈ రోదసీలో ఉపజని ఎక్కువగా ఉంది.

(ఒక తన వెంటిమీటర్ మనపరిమాణంలో ఒక ఉపజని అణువు ఉంటుంది)

ఈ రోదసీ వాయు మండలంలో ప్రతిబింబ ప్రోటానులు ఉన్నాయను కొందాము. ప్రోటాన్- ప్రతిబింబ ప్రోటాన్‌ల మధ్య గొలాను వర్షలు జరిగాయను కొందాం. ఫలితంగా కొంత ద్రవ్యరాశి విచ్ఛిన్నం అవుతుంది. కొంత శక్తి ఉత్పన్నమవుతుంది. ఇంతవరకు బాగానే ఉంది. కాని అసలు ప్రతిబింబ ద్రవ్యరాశిగల నక్షత్రమండలం ఉన్నదా? అనే మౌలిక ప్రశ్నకు జవాబు చెప్పలేం. కాని ఉత్పత్తి అయే శక్తిని బట్టి ఒక అంచనా వేయగలుగుతాం. ద్రవ్యరాశి. ప్రతి బింబ ద్రవ్యరాశి రెండూ సంయోగంవడం వలన ఉత్పత్తి అయే శక్తిని బట్టి లెక్కలు గట్టిగా మొత్తం ద్రవ్యరాశిలో ప్రతిబింబ ద్రవ్యరాశి కోటిలో ఒక వంతు మాత్రమే అని స్థూలంగా ఒక అభిప్రాయానికి వచ్చాడు దీనిని బట్టి మొత్తం ప్రతిబింబ దవ్యరాశి నంతనూ ఒక చోటకు ప్రోదిచేస్తే అది ఒక నక్షత్రం అంతకూడా కాదు. వాస్తవ స్థితిగతులు ఇలా ఉంటగా. సుదూర తీరాల నుండి ఎంతబలమైన రేడియో తరంగాలు వస్తుండడాన్ని బట్టి ప్రతిబింబరాశి ఉన్నదనే ఆలోచన, ఆశలను మాత్రం మనిషి ఒదిలి పెట్టలేక పోతున్నాడు.

అయితే 'ఎలక్ట్రానులను, పోజిట్రానులను అయస్కాంత మండల ప్రభావానికిలోనుచేసి, వేరేవేసి నట్లయితే అవి ఒకరకమైన తరంగాలను విడుదల చేస్తాయి. ఈ తరంగాలు రేడియో ధార్మిక తరంగాలుగా పరిణమిస్తే చెందుతాయి అందుచేత ప్రతిబింబ ద్రవ్యరాశిలో ఎలక్ట్రానులు పోజిట్రాన్‌లు ఈ రకం. ప్రక్రియలోనే రేడియో తరంగాలను విడుదల చేస్తున్నాయని కొందరి భావన. 'కాబ్ నెబులా' అనే నక్షత్రమండలంలోని విచ్ఛిన్న తారక (సూపర్‌నోవా) అను బలమైన రేడియో తరంగాలు గల మహాదిగ్గా భావించవగును ఈ మండలంలో గల ఎలక్ట్రాన్‌లు. పోజిట్రాన్‌లు అయస్కాంత మండల ప్రభావానికి లోనై అతిశక్తివంతములైన రేడియో తరంగాలు విడుదల అవుతుంటాయి. ఈ రకంప్రక్రియయే ప్రతిబింబ ద్రవ్య రాశి వలన జరిగి ఉండవచ్చును. అందుచేత మొత్తం ఒక నక్షత్రమండలంలో గల వాయువులో కోటిలో ఒకవంతు భాగం ప్రతిబింబద్రవ్యరాశి అనుకొంటే 'క్రాబ్ నెబులా' నుండి వెలువడే రేడియోతరంగాల ఉనికి సరైనదని నిర్ధారించేలా ఉంటుంది, ఐతే ఈ పోజిట్రాన్‌లు. ఎలక్ట్రానులు, ప్రోటానులు విచ్ఛిన్నమవడం వలన ఏర్పడ్డాయని ఒక భావం లేకపోలేదు. ఈ విషయాలన్నీ మనకు అంగీకారయోగ్యంగా ఉంటాయి కాని పాలపుంతలో 'ప్రతిబింబ ద్రవ్యరాశి' ఉన్నదని నిర్ధారించడానికి సరైన సాక్ష్యాధారాలు మాత్రం లేవు. కాని ప్రతిబింబ ద్రవ్యరాశి ఉండే అవకాశం ఉన్నదనిపిస్తుంది.

ప్రతిబింబ నక్షత్ర మండలాల ఛేటీ

నక్షత్ర మండలం. ప్రతిబింబనక్షత్ర మండలంతో ఢీకొంటే. అనే భావన ప్రతిబింబ ద్రవ్యరాశి ఉనికికి అన్వేషించాలనే తపనకు కారణ మయింది. సువిశాలమూ, గహనాతి గహనమూ అయిన ఈ విశ్వాంతరాళంలో ఎక్కడో ఒక చోట ప్రతిబింబ ద్రవ్యరాశి. ప్రతిబింబ ద్రవ్యరాశి సంయోగం చెంది అనంతశక్తి పుట్టడం వుతూ ఉండవచ్చును. ఈ సంయోగ ఫలితంగా ప్రేలుళ్ళు సంభవిస్తుంటాయి. వీటిని గురించి రేడియో ఖగోళ శాస్త్ర వేత్తలు బాగా చెప్తూంటారు. ఈ ప్రేలుళ్ళు అనంత కాంతి సంవత్సరాల దూరంలో జరుగుతుంటాయి. కోట్లాది కాంతి సంవత్సరాల దూరం నుండి వచ్చే రేడియో తరంగాలను బట్టి శాస్త్ర వేత్తలు వీటి ఉనికిని గురించి పరిశీలిస్తారు. ఐతే మన నక్షత్రమండలాన్ని ఢీకొన గల శక్తి గల ప్రతిబింబ నక్షత్ర మండలాన్ని గురించిన 'అగోచరదర్శిమ'లు నేడు మనకు అందుబాటులో లేవు. కాని మనం మన పాలపుంతకు అవల విస్తరించి ఉన్న అంధకార అజ్ఞాత రోదసీ కుహరంలోనికి అంతర్వీక్షణ జరుపుదాం. నక్షత్ర మండలం. ప్రతిబింబ నక్షత్ర మండలంతో ఢీకొనడం అనేది ప్రళయ సద్యశ్శ మే. లావాస్తవించడమే కోటాను కోట్ల అణువులు విస్ఫోటనవడమే, అలే మన పాలపుంతకు కోటానుకోట్ల మైళ్ళ దూరాన, ఈ రకం ప్రేలుళ్ళు జరుగు తున్నాయన డానికి తగు సాక్ష్యాలు లేక పోలేదు.

ఉదాహరణకు 270 x 100 కాంతి సంవత్సరాలదూరంలో ఆలిగ్నస్-ఎ అనే నక్షత్రం అసాధారణ శక్తిసంపన్నమైన రేడియో తరంగాలను ప్రసరిస్తున్నది. దీని అసాధారణ శక్తి నమనుసరించి ఇది రెండునక్షత్రమండలాలు ఢీకొనడం వలన ఈ తరంగాలు వస్తున్నట్లు ఊహించారు. ఈ రెండు నక్షత్ర మండలాలలో ఒకటి ప్రతిబింబ నక్షత్ర మండలం అయి వుంటుందని ఊహించారు. అ యి నే ఇదులు మొత్తం ద్రవ్యరాశిలో ఒక వంతు ప్రతిబింబి ద్రవ్యరాశి అయి వుంటుందని కూడా భావించారు. (10 లక్షల ప్రోటాన్‌లు ఉంటే 1 ప్రతిబింబ ప్రోటాన్ ఉంటుంది.) ఈ రెండు నక్షత్ర మండలాలు అయస్కాంత శక్తులు పరస్పరం కలుస్తున్నప్పుడు వా